# ప్రగతిప్రణాళిక నిర్వహణకు యంత్రాంగం సర్వం సిద్ధం కావాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**దశ, నల్లగొండ:** ప్రజా పాల న ప్రగతిప్రణాళిక నిర్వహణకు యంత్రాంగం సర్వంసిద్ధం కావాల ని, అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళ వారం రాష్ట్ర రాజధాని హైదరాబా దులో ప్రజా పాలన ప్రగతి ప్రణా ళి క పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవం త్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులోని ఆదేశాల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజు ల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కా ర్యక్రమంపై జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ బుధవారం కలెక్టర్ కార్యాల య సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వ హిం చా రు. రాష్ట్ర ప్రభుత్వ ఆదే శా ల మేరకు "ప్రజాపాలన ప్రగతి ప్ర ణాళిక" కార్యక్రమాన్ని జిల్లాలో ప కడ్బందీగా నిర్వహిం చాలని , నిర్దేశించిన తేదీల ప్రకారం కార్యక్ర మాలు చేపట్టా లన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ఈ నెల 6న ఉ మ్మడి నల్గొండ జిల్లా సన్నాహక స మావేశాన్ని నల్గొండలో నిర్వహించ నున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కా ర్య క్రమం సందర్భంగా వివి ధ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రమాలు, ప్రారంభోత్స వా లు, శంకుస్థాపనలు, ఇతర కార్యక్రమాలన్నింటిలో గ్రా మ స్థాయి మొదలుకొని జిల్లా స్థా యి వరకు ప్రజా ప్రతినిధులు అం దరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. అధికారు లం దరూవారంలో కనీసం నాలుగు రోజులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, నిబద్ధతతో, బాధ్యతగా పనులు నిర్వర్తించాల ని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగం గా వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించను న్న దని, ఇందులో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ఫైల్స్ క్లి యరెన్స్, ఆరోగ్యం, విద్య సంక్షేమం, వ్యవసాయం, మహిళ లు ,యువత, క్రీడలు, పర్యావర ణం, డ్రగ్స్ నివారణ, రహ దారి భ ద్రత తదితర అంశాలపై షెడ్యూల్ ప్రకారం కార్యక్ర మాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామ సభలు, మండల, నియో జకవర్గ, జిల్లా స్థాయి కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఆయా శాఖల అధికా రులు వారి శాఖల ద్వారా చేపట్టే ప్రత్యేక పనులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వ యంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అమలు చేసిన కార్యక్రమాలు చేప ట్ట ను న్న కార్యక్రమాలు వైద్య ఆరో గ్యశాఖ ద్వారా ఆరోగ్య కా ర్య క్రమా లు, ప్రత్యేకించి హెచ్ పివి వ్యా క్సి నేషన్, సోలార్ వి ద్యుత్ ,జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచే కార్యక్ర మాలు, పిల్లలకు గుణాత్మక విద్య అందించడం, డ్రగ్స్ నివారణ, రో డ్డు ప్రమాదాల నివారణ, జాబ్ మేళా నిర్వహణ, పర్యా వ రణంలో భా గంగా నర్సరీల పంపకం, వివిధ ప థకాల కింద ఇప్పటివరకు లబ్ధి దా రులకు చేకూర్చిన లబ్ధి వంటి వా టిని గ్రామ సభలలో వివరించడం, యువజన వారోత్సవంలో భా గంగా నిర్వహించే మండల స్థాయి కార్య క్రమాల్లో మండల ప్రత్యేక అధికా రులు భాగస్వాములు కావాలని, అలాగే అరై వ్ అండ్ అలైవ్ కార్యక్ర మాల వంటివి నిర్వహించాలని చె ప్పారు. ఈనెల 6న అన్ని ప్రభుత్వ సంస్థ లు, కార్యాలయాలలో శా నిటేషన్ కార్యక్రమాలతో పాటు, ఫైల్ క్లియ రెన్స్ కార్యక్ర మా లు చేపట్టాలని, ప్ర జాపాలన ప్రగతి ప్రణాళిక సంద ర్భంగా ఆయా శాఖల వారిగా సా ధించిన అభివృద్ధిపై ప్రజలందరికీ తెలియజేయాలని, అన్ని కార్య క్ర మాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వా మ్యం ఉండాలని, వీలైనంతవరకు గ్రామసభల్లో లబ్ధిదారులతో మాట్లా డించాలని చెప్పారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ ఆయా అంశాల వారిగా నిర్వహించాల్సిన పనులపై సంబంధిత శాఖల అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వా రా వివరించారు. రెవిన్యూ అదనపు కలె క్టర్ జే. శ్రీనివాస్, మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అ మిత్, స్థానిక సంస్థల ఇంచార్జ అ దనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్ డిఓ లు,జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హా జరయ్యారు.

## రాజేంద్రనగర్ లో భారీ గా డ్రగ్స్ పట్టివేత



దశ, రంగారెడ్డి: రాజేంద్రనగర్ లో 20 లక్షల విలువ చేసే 150 గ్రాముల ఎండీఎంఎ డ్రగ్ ను పోలీసులు సీజ్ చేసారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్ఫోర్‌మెంట్ వింగ్ రాజేంద్రనగర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో డ్రగ్స్ గుట్టు రట్టు అయింది. ఒమన్, పాలస్తీనా కు చెందిన నిందితులను అరెస్ట్ చేసారు. బెంగళూర్ నుండి హైదరాబాద్ కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్, బడా బాబులు టార్గెట్ గా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు. పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో విదేశీయులు అరెస్ట్ అయ్యారు. బెంగళూర్ అడ్డాగా డ్రగ్స్ దందా నడుస్తోంది.

## యంగ్ ఇండియా స్కూల్స్‌లో భారీ అవినీతి: మాజీ మంత్రి హరీష్ రావు



**దశ, హైదరాబాద్:** యంగ్ ఇండియా స్కూల్స్లో జరిగిన అవినీతి అంత ఇంత కాదు. అన్ని ఆధారాలు ఉన్నాయి, త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదు. ప్రతిపక్షంగా మేము సక్సస్ అయ్యాం. ఖమ్మంకు కేటీఆర్ వెళ్ళాడు ఇప్పుడు స్థలాలు ఇస్తాం అన్నారు ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్ళాను అది ఆపుతున్నాం అన్నారు.దేవాదుల ప్రాజెక్టు వెళ్ళాం వెంటనే ముఖ్యమంత్రి వెళ్ళాడు. హెల్త్ సిటీకి వెళ్ళాం, ప్రతి దానికి మేము వెళ్ళాక స్పందిస్తున్నారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారు. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని అన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోంది. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారు. అక్కడ రెడీమిక్స్కు పర్మిషన్ లేదని అయన అన్నారు.

## ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి

❖ *రోడ్డు ప్రమాద సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ నరసింహ*

**దశ, మునగాల:** ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్త చర్యలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో 65 నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదం జరగటానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి వేగంగాఅజాగ్రత్తగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో అనేక ప్రజాఅవగాహన సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్న వాహనదారులు అజాగ్రత్తగా వాహనాలను నడపడంవల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని ఆయన తెలిపారు.

## వేసవిలో జీహెచ్ఎంసీ కార్మికుల సమయ పాలన మార్చాలి

❖ *సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్*

**దశ, ఎల్బీనగర్ :** వేసవి కాలం దృష్ట్యా జీహెచ్ఎంసీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికుల సమయ పాలనతోపాటు పని గంటలను మార్చాలని అధికారులను సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు పని గంటల్లో మార్పు చేసి ఎండలు తీవ్రం కాకముందే పని ముగించుకొని ఇంటికి వెళ్లే విధంగా పని సమయంలో మార్పు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఉదయం 5:30 పనిలో చేర్చుకొని మధ్యాహ్నం 12:30 గంటలకు పని ముగించి ఇంటికి పంపే విధంగా వెసులుబాటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం.దశరథ్, నగర ఉపాధ్యక్షుడు జి.రాములు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు అంజయ్య, సుబ్బారావు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు




**దశ, వర్ధన్నపేట:** వర్ధన్నపేట ఎమ్మెల్యే కర్పన్ నాగరాజు జన్మదిన వేడుకలను బుధవారం ఏనుమాముల మార్కెట్ రోడ్ బాలాజీ నగర్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ జిల్లా పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్, డివిజన్ లోని పలు కాలనీ అధ్యక్షులు పార్టీ శ్రేణుల సమక్షములో హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ వజ్ర కాలనీ అధ్యక్షులు మంచన రాజు, కాంగ్రెస్ పార్టీ సాయి గణేష్ కాలనీ అధ్యక్షులు బుస్స మహేష్, కాంగ్రెస్ పార్టీ మధుర నగర్ కాలనీ అధ్యక్షులు గూడూరు ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీ గణపతి కాలనీ అధ్యక్షులు పోరండ్ల ప్రకాశం, గుడిమల్ల రాజశేఖర్,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బహ్రెయిన్ లో చిక్కుకుపోయిన 150 మంది





**దశ, హైదరాబాద్:** గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బహ్రెయిన్‌లో సుమారు 150 మంది తెలుగువారు చిక్కుకుపోయారు. ఇరాన్‌అమెరికా మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో విమాన సర్వీసులు రద్దు కావడమే ఇందుకు కారణం.

బాధితుల్లో హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు సభ్యుల బృందం కూడా ఉంది. తమను స్వదేశానికి తరలించేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. హైదరాబాద్ రాంనగర్‌కు చెందిన ఏడుగురు సభ్యుల బృందం గడిచిన ఫిబ్రవరి 24న బహ్రెయిన్ రాజధాని మనామాకు వెళ్లింది. వీరిలో కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకుడు గోనె సాల్మన్ రాజు కూడా ఉన్నారు.

వీరంతా ఫిబ్రవరి 28న తిరిగి భారత్‌కు రావాల్సి ఉండగా, ఎయిర్‌పోర్టులో ఉన్న సమయంలోనే విమానాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.దీంతో తమతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు 150 మంది వరకు ఎయిర్‌పోర్టులోనే చిక్కుకున్నట్లు సాల్మన్ రాజు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఎయిర్‌పోర్టుకు సమీపంలోని తెలుగు ప్రవాసీయుల ఇళ్లల్లో ఆశ్రయం పొందుతున్నట్లు పేర్కొన్నారు.

తమను సురక్షితంగా భారత్‌కు తరలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసినా ఎవరూ స్పందించడం లేదని సాల్మన్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఈతకు పోయి మునిగిపోయిన డిగ్రీ విద్యార్థి



**దశ, రంగారెడ్డి:** షాద్ నగర్ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువు కుంటున్న డిగ్రీ రెండవ సంవత్సర రాజు అనే విద్యార్థి ఫరూక్ నగర్ మండలం రాయికల్ శివారులో ఉన్న చెరువులోకి ఈత కొట్టడానికి వెళ్లి మృతి చెందాడు. మృతుడు రాజు మంగళవారం నాడు హోలీ సందర్భంగా సెలవు ఉండడంతో సుమారు 15 మంది విద్యార్థులతో కలిసి చెరువులోకి ఈత కొట్టడానికి వెళ్లిన రాజు మళ్ళీ తిరిగి బయటకు రాలేదు దీంతో పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టారు నిర్లక్ష్యం ఎవరిదో కానీ డిగ్రీ చదువుతున్న విద్యార్థి చెరువులో గల్లంతు కావడంతో విద్యార్థి తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి. బుధవారం నాడు ఈరోజు రాజు డెడ్ బాడీని వెలికి తీసారు. వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ కుమారుడి ప్రాణం పోయిందని రాజు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేపట్టడంతో ఘటన స్థలానికి చేరుకున్న మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ వివరాలు తెలుసుకొని కుటుంబానికి 7 లక్షల రూపాయలు ఎగ్జిగ్రేషియో చెల్లిస్తున్నట్లు కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం,ఇందిరమ్మ ఇల్లు కలిపిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటన స్థలంలో షాద్ నగర్ ఆర్డీఓ ఆర్ఎన్. సరిత తో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ పట్టణ సిఐ విజయ్ కుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు .

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com